
అశ్వలక్షణసారము

ఇది

మనుమంచిభట్టు ప్రణీతము.



ప్రకాశకుః

కొండపల్లి వీరవెంకయ్య

బుక్ సెల్లరు, రాజమండ్రి.

రెండవకూర్పు 1000 ప్రతులు.

కాకినాడ.

కాకినాడముద్రాక్షరశాలయందు

ముద్రింపబడెను.

1929.

ప్రైవేటు రిజిష్టరు]

[వెల 1—0—0.

పీఠిక


భాషాభిమానులారా !

ఈగ్రంథరాజమును బహువ్యయప్రయాసలకోర్చి గౌతమీపు
స్తక భాండాగారము నందలి తాటియాకు పుస్తకమునుండి యెత్తి
వ్రాసితిని. దీనిని భైరవాచార్య పుత్రుడగు మనుమంచిభట్టను
వాడు రచించియుండెను. ఈతడు గ్రంథమునం దొకచోట దాను
హోత్రుడుచే సంస్కృతమున రచింపబడిన దాని నాంధ్రీకరించినట్లు జెప్పి
యున్నాడు. (చూ. ప్రథమాంకురము 2 పద్యము) ఈతడీగ్రంథము
సాళువకంపభూపాలునకు అంకితమొనంగెను. వీరి కాలమును నిర్ణ
యించుటకు తగిన యాధారములు లభించుట లేదు. నాయల్పబుద్ధికి
తోచినట్లుగ వివరణమును వ్రాసి స్ఫురింపలేదు. కొన్ని పద్యములు
తప్పబడి యుండునని దోచుచున్నది.

పాఠకులు నాప్రమాద జనితదోషముల మన్నించి పూర్వకవి
యుడగు మనుమంచిభట్టుపై నాదరముంచి యభిమానింతురు
గాక.

వాడ,
.17.

ఇట్లు,
మద్దూరి శ్రీరామమూర్తి.



శ్రీరస్తు.

అశ్వలక్షణసారము.

ప్రథమాంకురము.



శ్రీరమణీముఖపద్మ

స్మేరస్మితమధుకరాయ [illegible]

దారబ్రిమదవిహార

న్యాయము కృతిపతికి [illegible]

అనఘుడు శాలిహోత్రుడను మౌనియుంబు [illegible]

యోమహామునులకుణంబుల వ [illegible]

వెలయుచున్నట్టి వారలకు [illegible] తేటపడగ [illegible]

వినికొనియుండ దానగుణ [illegible]

హయలక్షణవేత్తయగు శాలిహోత్రు [illegible]

[illegible] అశ్వలక్షణములను, అం [illegible]

సర్వజనులకు తెలియునట్లుగను [illegible]

గను జెప్పెదను. అని కృతికర్త [illegible]

యున్నాడు. ఈగ్రంథము [illegible]

బడినది.

క. జలనిధిమధనావసరమున

జలజభవుని మేని పద్మ [illegible]

ష్పుల సంగమమున బావకా
వలె హయములు పుట్టె గన్న ॥ వసుధాధీశా !

దేవదానవులు సుధకొఱకై పాలసముద్రమును మందరపర్వత
ముచే తరుచుచున్నప్పుడు బ్రహ్మదేవునియొక్క స్వేదబిందువులు గా
ష్పులతో గలసెను. అప్పుడు హయము ఉద్భవమందెను.

సీ. తొలుతదంతంబులు ॥ తోచిన నొకనెల
నెలలురెండగునవి ॥ * నెరసి నిగుడ
నడిమిదంతములుగా ॥ నగనైన మూన్నెల్లు
యవి వెసగూడంగ ॥ నైదునెలలు
కడపదంతంబులు ॥ వొడమ నెన్మిదినెల
యవిగూడ తొమ్మిది ॥ యయ్యె నెలలు
దశనంబు లారును ॥ విశదమైనను నేడు
యేండ్లు రెండగునవి ॥ ఎర్రనైన
మొదటిరెండును బదిగూడ ॥ మూడు యేండ్లు
నడిమి రెండును పదిగూడ ॥ నాలుగేండ్లు
అవిక రెండును బదిగూడ ॥ నైదు యేండ్లు
యరయహయములకు గన్నదంష్ట్రాధినాథ.

* బలసి నిగుడ అనిపాఠాంతరము. యవి తెన్నగుటయే
దు నైదునెలలు పా.

ముందరిదంతములు బొడసూపిన గుర్రముయొక్క ప్రాయ
మొకనెల-ఆముందరి రెండుదంతములును బలసినవై పొడవైనయెడ
ల రెండునెలలు గుర్రమగును. మధ్యదంతములు గాన్పించిన మూడు
మాసములు- అవి స్ఫుటమైన వైనచో నాల్గునెలలు మిగిలినదంత
ములు వచ్చిన గుర్రముయొక్క ప్రాయము మెనిమిదినెలలు. అరుదంత

ములు విశదములైయున్న యేడు నెలలగును. ఆదంతము లెరసినయిన రెండేండ్లు అన్నిపండ్లును గలియుట కయిదేండ్లుపట్టును.

కం. దంతముల తెలుపుచిత్త
స్వాంతియు కన్నులమెఱుంగు జవసత్వములన్
సంతతమును దక్షతయును
కాంతియు నైదేండ్లఘోటకంబునకలరున్. ౫

దంతములు తెల్లనగుట- స్థిరచిత్తముకలుగుట- కన్నులలోని మెఱుగతిశయించుట- బలము- పనిచేయునేర్పును శరీరమునందలి తేజస్సునుగల తురగముయొక్క వయస్సు అయిదు వత్సరములు.

కం. ఇది విచారించుటయును
విదితంబుగ నశ్వములకు విను వ్యంజనముల్
మొదలుకొని వరుస జెప్పెద
సదమలగుణయూధ కన్న జగతీనాథా! 6

పైన చెప్పబడిన విషయముల నిరూపించుటయును, వ్యంజనముల క్రమంబును యొకటొకటిగా జెప్పెదను.

ఉ. నల్లని రేఖ కృష్ణహారి నంబుసువర్ణవిభాతి శుక్లమున్
తెల్లని కాచగాజుపగిదిన్ జనుపఙ్క్తిక యాగె యుల్లులో?
భిల్లను శంఖచంద్రగతి బెద్దయుగ్రంతలులూఖలంబకన్
బెల్లుగ నూడుటంబడుట బేర్కొనతొమ్మిది వ్యంజనాలగున్. 7

చూడుము. మూడవయాశ్వాసము. కృష్ణవ్యంజనము, శుక్లము హారిణవ్యంజనము, మక్షిక, శంఖడులూఖలము చలనవ్యంజనము, పతన వ్యంజనము, కాంచవ్యంజనము.

కం. నెట్టున మొదలిరదంబులు
బుట్టిన నొకయేడునడిమి పళ్ళుచునొనరన్

బుట్టిన రెండేండ్లకుఁగద
బుట్టిన మూడేండ్లయును । పడువడినదమునన్. 8

మొదలిరదనములు తోఁచినయెడల నొకసంవత్సరమును, పా ల్పండ్లు బుట్టిన రెండేండ్లును, వెనుకటి రెండుదంతములును బుట్టిన మూడేండ్లును యుండును.

క. తొనవవ్యంజనంబులు । బుట్టునదున
నెలయిరువది యేడేళ్ళ । యుండులోన
తొలుత నైదేండ్లుగూడ । తురగమునకు
వరుసముప్పదిరెండేండ్లు । మాయునవ్యో. 9

పైన చెప్పబడిన తొమ్మిదివ్యంజనములును గడచుటకు యిరు వదియేడు వత్సరములగును. ఆయిరువదేడు వత్సరములున్ బాల్యావస్థ దేడులును కలసి గుర్రమునకు ముప్పదిరెండు వత్సరములు పూర్ణా యువయ్యెను.

10. గ్రంథపాతము యితరప్రతులలో నున్నదేమో తెలియదు.

క. ఉరమున నుపరంధ్రంబుల
శిరసున రంధ్రంబులందు । జెలువుగ రెండే
సరయుగ కుదుటనుమూతిని
బరువడి యొకటొకటియున్న । పదిభ్రువులయ్యెన్. 11

సులభసాధ్యము. గుర్రమునకు తప్పక పదిసుళ్లుండవలయును.

కం. ధ్రువులుపది యశ్వజాతికి
నవితక్కువయైన తురగ । మల్పాయువగున్
సవరించు పతికరిష్టము
సవరించరు గాన బుధులు । సహింపరుగా. 12

ధ్రువులు పది యుండవలయును. పదికంటె తక్కువయైనయెడ ల నాయశ్వము అల్పజీవియగును. ఇంతియేగాక ఆగుర్రముయొక్క

యజమానునకు గూడ కీడుగల్గును. అందువలన హయశాస్త్రజ్ఞు లెవ్వరును యట్టిగుర్రమును కొనరు.

క. మస్తకహీనము బహుదుర
వస్థంబడి చచ్చు నైదు ॥ వర్షంబులలో
స్వస్థపడని నిలిచెనేనియు
మస్తకమును ద్రుంచు పతిని ॥ మర్త్యులచేతన్. 13

ఛిన్నమస్తకము (తల) గలిగియున్న గుర్రము పెక్కు చిక్కులకు లోనై యైదువత్సరములలోపలనె మరణించును. అట్లు బ్రతికియున్న హయము తన్నుపాలించువానియొక్క మస్తకమును ఇతరులచే ద్రుంచఁజేయును.

చం. స్థిరముగ రోచమానమును ॥ దేవమణిందగ గూడియున్న యా
తురగము పూర్వభాగ గత ॥ దోషములన్నియు ద్రుంచి పశ్చిమం
బరగినయట్లు మేఘవిక ॥ పశ్చిమభాగము దోషకారులన్
బోరిబోరి ద్రుంచు మాడ్కి మరిభూవరకద్దువ దగ్గఱనున్ననేన్. 14

మెడమీదనుండునట్టి జూలునందు సుడియును దేవమణియను సుడియును గల తురంగము యితరదోషములను పోగొట్టి సుఖంబుల నొసంగును.

క. చుంచున కేశాంతంబుల
వంచితముగ నెలవులందు ॥ నావర్తములన్
మెంచఁబరదాల్చు హయములు
పంచాయుధ జనకశుభము ॥ పతికొనరించున్. 15

ముట్టెయందును, కేశాంతమునందును, నెలవులయందును, (పెదవికిరువ్రక్కలనుండు మూలలందును) సుళ్ళుగలిగిన హయము తన్ను పరిపాలించు యజమానునకు శుభమునిచ్చును.

క. బాహువులను సుళ్ళుగలిగిన
బాహావర్తంబులనగ । వరిభులకు నెప్పుడున్
బాహులనుదోమగు దోడవులు
యాహవమున జయమునొసగు । నరిబలభేదీ. 16

ముందరకాళ్ళ సుళ్ళుగలిగియున్న తురగము బాహావర్తతురంగమనబడును. దానిని పాలించు యధికారి యుద్ధములందు జయలక్ష్మిచే వరింపబడును.

సీ. ఇప్పుడు జెప్పిన । ముప్పదిరెంటిలో
నుత్తమావర్తంబు । నుండు నెడల
నిటలతటంబున । నిశ్రేణి త్రితాగ్ని
బాతురంతికము వ్రి । ఖ్యాతి మెఱయు

* * * * *

రోచమానంబుగదియుంగ । రోమజముల
చాలుగుఱ్ఱమునకుగల్గి । చాలమేలు
తొలుత పదిసుళ్ళుగూడంగ । నలుబదేను
మేలుచాతుర్యభోజల । క్ష్మీశనూజ. 17

సీ ముందరికాళ్లను । మోకాళ్ళుజంఘల
విడిపల్లుమణుగుల । మడుగులందు
తొలగులబిరుసున । తొడలందునగుల
నటకిరిందిపిక్కల । యండములను
కాశదేశంబున । గుదమువవ్రిక్కల
బొడ్డున వీపున । బొమలమీద
కుత్తుకకన్నుల । కొలకులరెప్పల
కర్ణమూలములను । కటములందు

అశ్వలక్షణసారము.

దండమున ముక్కు-జమరుల । క్రింది పెదవి
జెక్కలను మూతిమీదను । జెవులతుదల
కన్నుగవనాసికమునకు । గలిగియున్న
సన్నసుళ్ళొప్ప నిన్నియు । గన్నభూప.

ముందరికాళ్ళయందునను, వెనుకాళ్ళయందునను జంఘలయందు యుచోట్లను మణుగులందును పిరుదునందునను [illegible]గనను అడుగులయందును పిక్కలయందును అండములయందును [illegible] మునను బొడ్డునను వీపుమీదను కనుబొమలమీదను కనుగొలకుల మీను రెప్పలందును చెవిమూలములందు గండభాగమునందును సు ళ్ళుండదగు సులభసాధ్యము.

క. కకుదంబున హల్లకమున
దిక్రకమునసందులను సుళ్ళు । దిరమైయున్నన్
బ్రికటితదోషం బగునిది
నకులాదుల మతముదండ । నాయకతిలకా. 19

మూపుమీదను హల్లకమునను గుదస్థానమునందును [illegible] యందును సుళ్ళుగలిగిన వాజి దోషయుతమగును.

గీ. జలజకులిశకలశ । చామరతోమర
చక్రముసలముకుర । శంఖచంద్ర
మణిసితాసఖడ్గ । మచ్చాంకుశాదులు
గతులబొల్లిమేలు । గన్ననృపతి. 20

పద్మము కులిశము చెంబు చామరము తోమరము చక్రము ముసలము రోకలి ముకురము (ముగ్గ) శంఖము చంద్రుడు [illegible] ఖడ్గము అంకుశమున్నగువానివలె నుండు [illegible] మంచిది.

గీ. శూలపాశనిగళ । నీలపీతారుణ
గతులబొల్లుగీడు । గడిమదలను
క్రిందిపెదవి జమర । రుజలందు నెడతెగి
యున్నపుండ్రరేఖ । యొప్పదండ్రు. 21

శూలము పాశము నిగళము (శృంఖలు-అరదండములు.) నీలి వన్నె పచ్చనివన్నెగల బొల్లులుండరాదు. అందువలన కీడుసంభవించును. తలయందును క్రిందిపెదవియందును ముక్కు జెమరలందును బొల్లియుండరాదు.

సీ. దంతాధికంబును । దంతకనమును హీ
రాళియైనను వికట । రాళియైన
బిల్లికన్నులు నేక । పింగళియును నొంటి
బీజంబు లెమ్ముకు । బిల్లిచెవియు
దినమునబుట్టిన । గవయుద్భవిల్లిన
జనుబొట్టుకెరగుట్టి । మునకునున్న
కృష్ణతాలువలు మి । క్కిలియైన గోరిజలు
నల్లనై కడు పెల్ల । వెల్లనైన

* * * * * *

అట్టిహాయముల పాలల । గట్టజనదు
మల్లయామాత్య పుత్రి నిర్మలచరిత్రి
అహితహృద్భల్ల రాయసా । హాత్తిమల్లి. 22

ఎక్కువదంతములు తక్కువదంతములు గలిగిన గుర్రమును హీరాళివికరాళిని (వీనియర్థముముందు వివరరింపబడును.) పిల్లిగండ్లు కలదియు యేకపింగళి (ఒకకన్నుదృష్టి) ఒకబీజముకలది పిల్లిచెవులు రెండుపిల్లల నీను గుర్రము నల్లని తాలువలుకలది- పెద్దపెద్దగిట్టలు గలది- మున్నగు దోషంబులుగల గుర్రములను పెంచకూడదు.

అశ్వలక్షణసారము.

కరాళి=భయంకరమైనది.

వికరాళి=భయంకరమైనదానికి వ్యతిరేకము.

గీ. మూడుకాళ్లును గల్గిన । మునలి యొక్క-
పదము నిలుపైన నదివిష । పాదియగుచు
సన్నమగుచున్న దోషంబు । లన్నియైన
నుదుట బొల్లుంట మేలున । న్నునిత్యసౌఖ్యము.

మూడుగాళ్ళను తెలుపైన బొల్లియుండి నాలుగవకాలు నలుపైనయెడల వాగురిము విషపాది యగును. కాళ్ళు సన్నమైన యెడల దోషములన్నిటినేని బోకార్చును.

క. మెఱుగారి కాలిలు మేనును
నెరివిరిసిన తమ్మిమొగ్గ । నెమ్మొగమున గ్రొ
మ్మొరుగుల దెగడెడి కన్నులు
నెరివాలము గలుగు హయము । లివి యోగ్యంబుల్.

మెఱుగెక్కియున్న శరీరమును, సగము విడిచిన తమ్మిమొగ్గ వంటి నెమ్మొగమును, కాంతివంతములైన కన్నులును దట్టమైన వాలమును గలహయములు శుభము చేకూర్చును.

క. ఛాయావిహీనమైనను
వాయసఖరగృధ్రముఖ్య । స్వరమైనను ప్రే
న్యాయపదగదితవదనము చి
రాయువు గలుగవని వినుము । మత్తి హయంబుల్.

కాంతి విహీనమైనను కాకి- గాడిద- గ్రద్ద మొదలగు వాని స్వరముబోలిన స్వరముగల తురంగములు చిరాయువు గలుగవని పెద్దలమతము.

క. పరగిన మొగమును నాలుగు
చరణంబులు తెలుపుగలుగ । బయమొసగున

శ్వేతునకు నత్తురగంబిల
ఖరకరనిభతేజ పంచ । కల్యాణియగున్. 26

నాలుగుకాళ్ళును తెలుపుగలిగియున్న హయము పంచకల్యాణియనందగును. అయ్యది రౌతునకు సర్వదాజయము కలిగించును.

క. నాలుగుకాళ్లుం గొనచెవి
వాలమువదనము విశాల । వక్షము తెలుపై
కాలినది యష్టమంగళి
నేలినపతియేలు ధరణి । నేలినపతులన్. 27.

నాలుగుకాళ్లును చెవులయొక్క కొనలును, తోకయును ముఖమును విశాలమైన వక్షస్థలమును తెల్లనివైయున్నయెడల నాగుర్రమును యష్టమంగళియందురు. ఆగుర్రమును పాలించువాడు ధరణీపతుల నేలును.

క. హేషారవంబు గజగళ
ఘోషానకపయోధి । ఘోషణభేరీ
ఘోషణదిక్కరి బృంహిత
ఘోషణగతి నుండవలయు । ఘోటకములకున్. 28

గుర్రములయొక్క ధ్వనినిగూర్చి చెప్పుచున్నాడు. సులభసాధ్యము.

క. తొల్లిశతాయువు హరులకు
ఎల్లను దుర్జనులమోవ । నేహ్యాంబవితా
రొల్లకముప్పది రెండే
ళ్లల్లన తురగములునడసె । నమరులచేతన్. 29

పూర్వము బ్రహ్మ గుర్రములు దుర్జనులగువారిని గూడ మోయుచుండుట జూచి విచారపడి వాని యాయుఃప్రమాణమును ముప్పదిరెండుసంవత్సరములుగా నేర్పరచెను.

క. వన్నెసుధాధవళంబై
చెన్నారగ నల్లనైన । చెవికల్గినయా
సన్నతతురగము యీభువి
గన్నయధరణీశ నామ । కర్ణాంకముగున్. 30

తెల్లనిశరీరముగలదై నల్లనైనటువంటి చెవిగలిగిన యశ్వము ను కర్ణాంకమందురు.

చ. హారియుని నర్కబింబునిశు । కాంగుని గొంగునిగ [illegible]
తరగినకత్తలాని ప్రమ । దంబున నెక్కెడిచోట [illegible]
సురపతి కృష్ణవహ్నిశివ । సూర్యపితామహ వాయు [illegible]
వరుసదలంచి మ్రొక్కనది । వారకదైవత [illegible] [illegible]

—హారి, అర్కబింబము, శుకాంగు- కొంగ గొం[illegible] కత్తలాని ఈపేర్లు గలిగిన గుర్రముల నెక్కునప్పుడు [illegible] అగ్నిని- శివుని సూర్యుని బ్రహ్మను వాయు, చంద్రుని [illegible] నమస్కరించి ఎక్కవలయును.

క. నీలిని నలగని శోణిని
నీలోత్పలహయముబన్ని । నప్పుడెక్కనచో
మేలుగనదియును త్వష్ట్రిల
కీలినివాయువుదలంప । గెలుపగుబోరన్. [illegible]

నీలి నలగ శోణి నీలోత్పలము ఈనాలుగు [illegible] గుర్రములు నెక్కునప్పుడు అగ్నిని వాయుదేవుని దలంచికొనిన [illegible] కూరును.

క. చతురమగు నాసలవాలుగు
వితతముగా నశ్వములకు । వెలసినధ్రువులన్
మతిదలంప మేలునిచ్చును
పదునాలుగుదేశములకు । బట్టముగట్టున్. [illegible]

గురిమియొక్క నొసటను చతురాకారముగ నాలుగుధృవ్రులున్న యెడల నాగురిము తన్నేలినవానిని పదునాలుగుదేశములకు పట్టభద్రుని చేయును.

క. పట్టముకిరియఫాలంబున
వెట్టణముసుళ్ళుమూడు । నేర్పడియున్నన్
గట్టుము హాయమును శాలను
సృష్టికిపతియతఁడుసువ్వో । స్థిరమతిదలపన్. 34

పటశావలె నుదిటిపై మూడుసుళ్లుగలిగిన యా తురగమును శాలలోనికిఁ జేర్చుము. ఆగురిము నేలినవాడు బ్రహ్మతో సమానుఁడగును.

క. ఒండొంటె మీద దొంతిని
రెండునమూడైనధృవ్రులు । రుజలైయున్నన్
గండతనిజముగ నిలువుము
భండనమున నశ్వమిచ్చు । బతికిజయములన్. 35

సులభసాధ్యము.

క. నిటలమున దొంతివలనయు
పటుతరముగ సుళ్ళుమూడు । ప్రభవించినచో
నిటలాక్షు డడ్డగించిన
చెటులతననిలోనవైరి । శిరమునుద్రుంచున్. 3

సులభసాధ్యము.

క. మిక్కిలిదోరణములకిరియ
జక్కగరోమజయములశ్వ । సంఘము నుదుటన్
నిక్కముగల్గిన శుభమా
ఎక్కుము రణరంగభీమ । యెంతయు బ్రీతిన్.

అధికముగా సుళ్లుదోరణమువలె, నున్నయెడల శుభదాయక మగును-దానిని యధిరోహించు యజమానునకు శుభముచేకూరును.

క. తురగంబునొసలిమీదను
ఒరకింపగ రెండుభృవులు ॥ వరిభునకుశుభమౌ
నరసుతవిలువగవలయును
ధరణీశ్వర కాంతనృపతి ॥ దానవినోదీ. 38

గుర్రముయొక్క నొసటను రెండుభృవులుగలిగినయెడల తన్నెక్కినవానికిశుభము చేకూర్చును.

క. మత్తుకసుడిగల తురగము
చిత్తజనిభుడైన నేమి ॥ సిద్ధుదలపన్
ఉత్తమపురుషుల విలువరు
నిత్యోత్సవంబునుజూచజమిని ॥ విలయము కేగున్. 39

సులభసాధ్యము. మత్తుకమీద సుడియుండరాదు.

క. ఉభయగళములకు నెల్లను
గభిమముఖముగ భృవులుగల్గు ॥ నశ్వముఖిలువన్
శుభమగుకంఠాభరణము
వరిభుసుతభీమాంబపుత్రి ॥ పరమపవిత్రా. 40

గళమునకు రెండుప్రక్కలనుగాని యెదుటనుగాని సుళ్ళుగలతురగము పొనవలయును. అట్టిగుర్రము శుభముచేయు.

క. మేలుగ గళంబుక్రిందను
నాలుగుయంగుళముల రెట్టి ॥ నగు సుడియున్నన్
యేలుమది దేవమణియని
బాలార్కసమాన తేజ ॥ బంధునిధానా. 41

సులభసాధ్యము. గళముక్రింద ఎనిమిదంగుళములకు క్రింద సుడియున్న యది దేవమణియను సుడియగును దానినేలవలయును.

క. దేవమణి క్రిందసుడియును
భావింపఁగ రోచమాన ॥ మగునని ధాత్రిన్
భావజసన్నిభ విబుధప్రము
భూవనితాప్రియుడ కన్న ॥ భూపలలామా ! 42

దేవమణి క్రిందగానున్న సుడిని రోచమానమందురు. అట్టిగు
ర్రమును భద్రాయము, తప్పక కొనవలయును.

గీ. రోచమానంబుక్రిందని ॥ రూఢమగుచు
నమరసుడి జెరిపాకిన ॥ నట్టిరేఖ
పేరుహారికిజూడ ॥ ధారుణిలోశత
పాదియనిరి యశ్వ ॥ భావవిదులు. 43

రోచమానముక్రింద జెరివలె గొన్నిటిసుడి యుండును అట్టి
గుర్రమును శతపదియందురు.

క. బాహులవక్షస్థలముల
నూహింపగ ధృవులుగలుగ ॥ నుచితము విలువన్
ఆహవభీముడపాత్రత
దేహిజనకల్ప భోజ ॥ దినకరతేజా. 44

ముందరి కాళ్ళమీదను వక్షస్థలంబునను ధృవులుగలిగియు
న్న యశ్వమును గొనవచ్చును.

సీ. త్రికమున వీపున ॥ కకుదాంగకములను
భ్రుకుటిపై నాసాగ్ర ॥ పుటముమీద
హృదయమునను నాభి ॥ యుదరముకుత్తుక
చెక్కునముక్కున ॥ ప్రక్కలందు
గుదమునవిత్తుల ॥ కోశముమెడలపై
నేత్రాలవాలుగు ॥ గోత్రములను

మస్తకమధ్యము । మానుగాఁ గటములఁ
జేకవింశతి ధృవ్రు । లెఱుఁగజనులు
యిట్టిదోషంపుహయములు । గట్టఁదగదు
గట్టినంతనె చెట్టలు । బుట్టుచుండు
బుధజనస్తోత్రసద్గుణ । పూర్ణగాత్ర
వంశకులదీప శ్రీకన్న । వసుమతీశ. 45

కం. అనయవములందు నెడలక
శ్రీపులుండఁగ వలయుమరియు । తురగంబులకున్
దివిరియొండొంటి వెడలక
సుళిచేరుడనామతంబు । సుభగమనోజా. 46

గర్భిణియొక్క యవయవములందు తప్పక సుళియుండవలయును. ఆసుళ్ళువిచ్ఛిన్నముగాక యుండవలయును. ఒక్కొకసుడి రెండవదానిని తాకి దానిని వికలముగునట్లు చేయకుండవలయును. అని మనుమంచిభట్లు తనయభిప్రాయము జెప్పెను.

క. మిక్కిలి నశుభములైనను
దక్కువ శుభధృవులుగల్గ । దగదెక్కంగా
నెక్కువురుజులకు శుభములు
మిక్కిలి గలుగంగఁజూచి । మృగపతిశౌర్యా. 47

అశుభసూచికంబులగు సుళ్ళధికముగను శుభసూచికంబులగు సుళ్ళు స్వల్పముగనుయున్న యశ్వమును గొనదగదు. శుభసూచకములధికముగానున్న పరిశీలించి దాని నెక్కవలయును.

క. కలియుగమున తురగములకు
సలలితముగ బాహుయుగము । సన్నములైనన్
బిలువుము తురగముశుభమని
యిలతలమున కొంకణపతి । యిభరిపుశౌర్యా. 48

గుర్రములకు పిక్కదట్టి కాళ్లు సన్నములై యుండుటమేలు.

క. వాలంబు బాహుజంఘల
మేలుగ కంఠాననంబు ॥ మెడిపిమీఁదన్
ఘాణముకర్ణము మెడయును
జాలగ దీర్ఘంబులైన ॥ జవమానియగున్. 40

తోఁకయు కాళ్లును-జంఘలును-కంఠము—ముఖము చెవులు మెడయును మిక్కిలి పొడవైనయాతురగము మిక్కిలి జవసత్వములుగలది యగును.

క. బాహుజంఘలమధ్యము
బాహానసతి నెఱుఁగుముఖము ॥ వాలముజెవులున్
నూహింప కుఱుచలైనను
అహానధిపుండ సత్వ ॥ మాధికముసుమ్మా. 50

కాళ్లును జంఘలును మధ్యభాగము (కటిప్రదేశము) ముఖము, తోఁకయు చెవులును కుఱుచలైయున్న యశ్వము వేగముగా పోవునది గాకున్నను బలముకలది యగును.

క. ముష్కములు కుఱుచలై కడు
శుష్కంబులునైనఁజూచి ॥ సుజనుఁడవిలువన్
నిష్కముల లెక్కసేయక
దుష్కరములఁబొందడెంత ॥ దూరంబైనన్. 51

ముష్కములు (వృషణములు) కుఱుచగలిగి ఎండిపోయినట్లున్న గుఱ్ఱముల రూప్యములు ఖర్చు పడునని లెక్కసేయక తప్పక గొనవలయును. ఎంతధనము వెచ్చించినను నష్టములేదు.

క. పలువరుసనేడు దంతాలు
కలిగిన జవసత్వహీన ॥ కాంతివిహీనన్

విలువరుసతులకు నెక్కుడ

కులజలనిధిపూర్ణసోము ? కులుగన్నిన్నీ [illegible]

ఏను దంతములు గలదానిని బలము [illegible]

తలేనిదానిని భూపతులెక్కరాదనుచు చానిలునోనగు.

కం. బలువైకొలది వెన్నును

వలుదగుమధ్యంబు నిడుద ? [illegible]

వెలయగ వటువైనను

గొలుగు యెడ గుర్రములను [illegible]

బలమైనకట్టియు పుష్టి వదైలంగ్గ్ [illegible]

సమధ్యమును - పొడుగుపాటి [illegible]

స్కాలయంకు గట్టియుం [illegible]

కం. బడపంజో లేకమాపము

[illegible]

కమునర్ధి విలువవలయును

కలియుగమున సిరి కునోసగు ? [illegible]

అమగుర్రము ముఖ [illegible]

కము తప్పక విలువవలయును

కం. వదనంబున భూరిలక్షణ

విదితంబుగ దెల్లనైన ? [illegible]

కదనమున నెక్కనతనికి

నెదురారిపుఘోటకము ? [illegible]

ముఖమును - అంఘ్రులను - భూ [illegible]

యశ్వమును గొనుము. దానినెక్కనతనికి [illegible]

లు యేనుగులు సులభసాధ్యములు.

క౦. భూపాలయపరగాత్రము
నేపారగ దెల్లనైన ॥ నెక్కుముహాయముఁ
యే పైవిలువగ వలయును
యేపొందును లచ్చిమిగుల ॥ వినయగుణాఢ్యా. 56

కంఠముయొక్క క్రిందిభాగముగాని మీదిభాగముగాని తెల్లనైన గుఱ్ఱమును నధిరోహించుము. అట్టిహయమును గొనినవానిగృహంబును నైశ్వర్యములు సర్వదా నిలచియుండును.

గీ. నొసలజుక్క లేక ॥ శశికాంతి నొకకాల
మూడుకాళ్లుగలుగు ॥ మొసలియండ్రు
దీనివిలువవలదు ॥ మానవులకు
వంశదీప కన్న ॥ వసుమతీశ. 57

నొసటిమీద తెల్లని మచ్చ లేకను మూడుకాళ్లును తెలుపుండి యొకకాలను తెలుపులేకున్న నాయశ్వమును మొసలియందురు. దానిని గొనవలదు.

క. వలపలి కాళ్ళును రెండును
వెలయగ సితవర్ణమైన ॥ విలువ్యముహాయముఁ
సలలితవాహాంగంబులు
వెలయగ దెలుపైన గాదు ॥ విమలవిచారా. 58

వలపలికాళ్ళు రెండును తెల్లనివైనయెడల నాహాయమును తప్పక గొనుము. ఎడమభాగము తెల్లనైన నాహాయంబులను గొనవలదు.

క౦. పాదములు మూడుగడగిన
భేదింపక మొసలియండ్రు ॥ పెద్దలుహాయమున్
మేదినిలో జూడగ నొక
పాదంబడి గడగవిషమ ॥ పాదిదియయ్యేన్. 59

మూడు పాదములు తెలుపై యొకపాదము నలుపైన మొసలి యుండ్రు- అటుగాక మూడునలుపై యొకటి తెలుపైన నదివిషపాది యని పిలువబడును.

క॥ ఎక్కుగ జన దమ్మొసలిని
నిక్కంబుగ విషమపాది ॥ నిందితమయ్యెన్
ఎక్కుడు నుదుటను హయమునకు
చక్కగ బొల్లుండెనేని ॥ సౌజన్యాగ్రధీ. 60

ఆమొసలి యని పిలువబడు తురంగమును యెక్క బోవకుము. అది విషపాదియగుటచే నింద్యము. నుదుటన్న చక్కని బొల్లియున్న యశ్వము నెక్కుము.

క. పట్టరు గోడిగ నెక్కియు
స్పష్టస్వర వెనుకపడము ॥ సితమైయున్నన్
నెట్టనమూత్రము విడిచిన
బుట్టును దోషంబులందు ॥ బొల్లరి లేమిన్. 61

గుర్రము యొక్క పృష్ఠభాగము తెల్లనై యున్న యెడల నా గుర్రమును గొనరు. అధికముగ మూత్రమును విడుచు హయమును కూడ దోషము కలుగునని తలంచి గొనసాహసింపరు.

క. పురుషాశ్వమునకు ముందట
సరసిజరిపువర్ణమైన ॥ చరణముగలుగన్
స్థిరమతి పిలువగవలయును
యురుదుగమూత్రంబు దాకి ॥ యురుగుంబుజులన్. 62

మగగుర్రమునకు ముందటి భాగము సూర్యునియొక్క వర్ణమైనచో బుద్ధిమంతులు దాటి పోనీయరు. తప్పక స్థిరచిత్తముతో గొందురు.

క. శ్రీజనస్మసదనరాజ,
హా జితయమసమావనయమవ ? రాజీవ్రనక క
రాజులకు దుగ్ధవారధి
రాజునకుఁ గుమారకంప ? రాజునకెలమిటా 63

షష్ట్యంతములగా నిదిగావచ్చును. పెక్కులగు మాతృకల లో నీపద్యము గానరాదు.

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన మాయాలక్షణవిలాసంబను కృతికి కథాభిధానం బెట్టిదనిన నశ్వప్రశంసయు నావర్తలక్షణంబును దశాక్షేత్రవిభాగంబును ప్రాప్తిపేశ ప్రమాణంబును వయోజ్ఞానంబును వర్ణలక్షణంబును ఛాయాలక్షణంబును గంధలక్షణంబును గతిలక్షణంబును సత్వలక్షణంబును పుండ్రలక్షణంబును సామాన్యదోష మహాదోష దోషతమప్రకారంబును నుత్తమాశ్వలక్షణంబును విహీనలక్షణంబును చికిత్సయు లవణవిధియు ఉదకవిధియు గడ్డికవణప్రకారంబును క్రమంబున జెప్పెద నందు నశ్వప్రశంస యెట్టిదనిన. 64

అశ్వములకు సంబంధించిన వివిధములగు లక్షణముల జెప్పెద నని సూచించినాడు. సులభసాధ్యము.

ఉ. అంబుధివేష్టితావనియు ? తాజి జయంబు మహాయశఃప్రతా
పంబును నిత్యలక్ష్మియు నపారసుఖంబుల నొందునందు ధ
ర్మంబును వైభవోదయ సమగ్రముదంబులుగల్గి యొప్పువా
హంబులు చాలగల్గు వసుధాధిపుడెప్పుడు నింద్రతుల్యుడై. 65

గుర్రములధికముగా నేభూపాలునియొద్దనుండునో యాభూపాలుడు చతుస్సముద్రముద్రితధరావలయంబు పరిపాలించుచు యశఃపాండురుడై లక్ష్మియుతుడై సర్వసౌఖ్యంబుల నొందుచు నధిక వైభవము గలవాడగును.

చ. అరయఁగ సర్వలక్షణ సమంచితమైన తురంగరత్నమే
నరుని గృహంబునందొక దినంబుననుం దగురీతి నుండినా
పరమ పవిత్రగేహమునఁ బాయక నిల్చు రమావధూటి శ్రీ
ధరుఁ డురఃస్థలింబలె ముదంబెసలార ప్రసన్నచిత్తయై. 66

సర్వశుభలక్షణములను గల్గిన గుఱ్ఱమే మానవునియింట నొక దినంబు యున్నను-యామానవునకు యధికంబులగు ధనంబులు లభించి-స్థిరమై నిలిచియుండును.

మ. జవసత్వాన్వితవైభవావళులచే సంపూర్ణమైయుండు నే
యువనీపాలుని సైన్యమాతని సముద్యత్కీర్తి బెంపారియున్
నవపర్యంత వసుంధరావలయమున్ మానంబుతో నేలు శా
త్రవ * * * * *

గ్రంథపాతముచే గడమపాదము నశించినది. అర్థమున్స్ఫురించుట లేదు.

చ. * * * * * *
త్రివిధరణీధరేశ్వరుని దానముపాలిటి లచ్చియై మహో
త్సవములుగ గ్రగూర్చు రణధామములో మహారాజకోటికిన్
శివశిరఘోటకంబులు విచిత్రపు దూతికలే తలంపగన్. 68

గ్రంథపాతము పైపద్యముతో గలిపి పెక్కుమాత్రికలందు గలదు.

చ. దూరము బోవునప్పుడును దుర్దమశత్రునృపాలసైన్యముల్
బోరున గెల్చుచున్నపుడు బొంకముతో మృగయావినోదవి
ద్యారతి దేలునప్పుడు నరాధిప కోటికి వాజులట్లు బెం
పారజయాది కారణము లారసిచూడగ గల్గనేర్చునే. 69

దూరదేశముల కేగవలసివచ్చినప్పుడును-శత్రువులను జయింప బోవునప్పుడను వేటాడుటకున్న విద్యాప్రసంగముల దేలునప్పుడు

ను రాజులకు గజంగడు సహాయము నొనరించి జయము చేకూర్చును-
యిట్టి సహాయము నొనర్పదగిన వేమైన గలవా?

ఉ. వారణసేన లెన్నయిన । వాజిబలుండగు రాజుకెప్పుడున్
వైరులబోరగెల్తురని । వారణరాజులు నిక్కువంబు దు
ర్వారపు వాజి యొక్కటి ని । వాసమునం గలిగున్న దానికిన్
వారక శంకనొందుదురు । వైరులు మున్నుగ కంపభూవరా. — 70

శా. విశ్వంబందు వసుంధరాపతులకున్ । విఖ్యాతిబీజంబులై
యశ్వంబుల్ గనునాధు కార్యములు చే । యంజాలు చందంబునన్
శశ్వద్దాన పయఃపటీవిలస । స్తంబేరమంబుల్ గనన్
నైశ్వర్యాఢ్యపదాతిలోకములు సే । యంజాలునే క్రమ్మరన్. 71

చ. కరిరథవీరభీషణ వి । కార జలగ్రహకోటిచేత ను
స్తరమగు సైన్యఘోరమగు । సైన్యపయోధి నశ్వమం
దరగిరి ద్రచ్చగాక మరి । తక్కిన రీతుల ద్రచ్చవచ్చునే
యరయగ వీరలక్ష్మి నిల । నాభశకంపధరాతలేశ్వరా. 72

గజబలములు రథములు-పదాతులు-జంతువులతో నింపబడిన కందకములు గల్గి తరింప శక్యము కాకయుండు శత్రురాజుల సైన్యమను పాలసముద్రమును ద్రచ్చుటకు నశ్వమే మందర పర్వతము. అదియే లేనిచో శత్రుసైన్య పయోధిద్రచ్చుట యెట్లు?

మ. ధరణీమండలమెల్ల నశ్వముల చే । తంజాల సిద్ధించున
ద్ధరణీమండల సిద్ధియైన వలనం । ధర్మార్థ కామంబులన్
ధరణీపాలకమండలంబులకు సు । ప్రాప్తమౌ గాన య
ద్ధరణీ రాజుల లాభసంపదకు గం । ధర్వంబులే మూలముల్. 73

రాజ్యభోగములు అశ్వములచేత లభించును. రాజ్యమువలన ధర్మార్థకామమోక్షంబులను చతుర్విధ ఫలంబులు లభించును. కా

ష్ఠున రాజుల జయమునకు - సౌఖ్యమునకు - (యిహపరసౌఖ్యమునకు)
మూలకారణము లీయశ్వములె గదా.

శా. దానానేక పరోహితంబు ధరవో । ల్లాలంబు శాంతాపశం
పానూనద్యుతి దుర్నిరీక్షమురుబా । హాసారముద్యద్విప
త్సేనా వారధి మండలంబు గరిమం । జెండాడు నుద్దండతన్
భూనాథుండు హయాధిరూఢులగుచున్ । బోరున్ సమీరాకృతిన్.

చ. వరశుభలక్షణంబులను । వర్ణనకెక్కిన ఘోటకంబులన్
ధరణిపుడెక్కి పోవలయు । దజ్జగతీ పతిగోరివచ్చు నిం
పరుదున శత్రులక్ష్మి విభ । వాన్వితయై యభిసారికాకృతిన్
మరమున గంపభారమణ । దోర్బల భీమకుమార మన్మథా. 75

క. వర్జితదుష్కృతసుకృతా
ర్జితవివిధార్థనిష్ఠ । రాహవకేళిన్
నిర్జిత శత్రుసముత్కర
మార్జితవైభవ సముఖి । తాయుత కీర్తిన్. 76

సీ. చెలగి దేవాసురా । దులకు నయ్యింద్రుడు
సామంబులను దేవ । పాతసమితి
నాత్మ భాష్యంబున । ననిల దేవునియందు
నమృత పూరంబుల । నండములును
వాజులసృజియించి । వనజాసనుడు వాని
కన్నుల కమలారి । కమలహితుల
వాతెరసురనది । వాణి జిహ్వాకయందు
నొదనగ్ని మణుగు । నొడల దిశల
పసరునుక్కిన నంగము । నసలు నిలిపె
కాన హరులను వేల్పులు । గా దలంచి
నెమ్మి పూజించి యెక్కిన । నృపులకెచట
జయము చేకూరు గంపన । క్ష్మాతలేంద్ర. 77

సీ. సుమనోవాహిని రోమరాజి జల । ధి స్తోమంబు కాంచీకలా
పము శైలంబులు చన్నుగుబ్బలు పుర । ప్రాకారముల్ తారహా
రములై యొప్పగ నొప్పుచున్న యువతుల । ప్రారంభ విశ్వంభరా
ప్రమదం బార సుఖించు యశ్వపతియున్ । ప్రస్తావర శ్రీగతిన్.

చ. తురగము వాజినెక్కి నిజ । దోర్బల లీలలజూపి విద్విష
త్సరకరవాలధార దెగ । గాంచిన పుణ్యుడు నందగాంచు న
త్తురగము మేనిపై గలయ । దోచిన రోమము లెన్ని యన్నివ
త్సరములు నాకలోక వని । తాసుఖ ముఖ్యవిశేషసౌఖ్యముల్. 79

ఉ. నెమ్మది లోననెంతయును । నిశ్చలభక్తి చరింపరేపునే
మమ్మున సర్వలక్షణ స । మన్వితమైన హయంబు నిష్టదై
వమ్మది భాతినే నృపతి । వందన కృత్యము లాచరించు ని
త్యమ్మును నామహీపతికి । నాయువలును నగ్గలంబగున్. 80


చ. సమవిషమాజి రంగముల । శత్రుశిరంబుల దూరి పారుచో
గమిగొని ప్రేవులెల్ల దెగి । కాళ్ళను దాకుచు వ్రేలుచుండినన్
దమక మొకింత లేక నుచి । తస్థితి నేలిక నుద్ధరింపు చి
త్రమతురగంబు దాని నుతి । దామర చూతియు జేయనొప్పునే. 81

మాలిని. పరివృతరిపుగర్వా । ప్రాప్తగర్వాప హార్వా
భరణ విపులసేనా । ప్రఖ్య నాఖ్యాభిరామా
పరిచిత నృపవిద్యా । ప్రస్ఫురద్గద్య పద్యా
చరణ పతిత భూపా । చాళుకీవంశ దీపా.

గద్యము...

భైరవాచార్యపుత్త్ర మనుమంచిభట్టు ప్రణీత
మైన హయలక్షణవిలాసంబునందలి
ప్రథమాంకురము.







శ్రీరస్తు.

అశ్వలక్షణసారము.



ద్వితీయాశ్వాసము.





శ్రీరమణీసేవాస్పద
పారీణవివేకపటిమ । పావనమూర్తీ
సారాచారవదాన్య
ఝ్మారుహ విద్యావిహార । కంపకుమారా. 1

లక్ష్మీదేవిని సేవించునటువంటి వివేకములుగలవాడు పావనమైన వాడా... కృతిపతియైన కంపకుమారుని కన్వయము,

క. తురగస్తుతి పద్యారస
ధరవిశ్రుతగతుల రీతి । దగజెప్పెదనా
దరభరితహృదయ పద్మను
కరమరుదు గజినికి దొడవు । గా జేయు మొగిన్. 2

క. వరలక్షణ నామంబులు
పరిపాటిగ జెప్పుచోట । పలికిన రీతుల్
పరికించి కరుణసేయుడు
సరసగుణోదారు లయిన । సత్కవులెల్లన్. 3

శుభలక్షణముల నామములను అవియుండుస్థానములను బాగుగా పరిశీలించి ఒప్పులు పరిగ్రహించి తప్పులు మన్నింపుడు. ఈపద్యము గ్రంథారంభములోనిదై యుండవచ్చును.

క. ప్రకటంబుగ నావృత్తము
ముకుళము వత్సావలీఢ మూర్మ్మయు పాదు
ర్ధకమును శుక్తిశతపదియు
నగసుళ్లీ క్రియ నెనిమిది యేతద్రూపంబుల్. 4

ఆవృత్తము- ముకుళము- వత్సము - అవలీఢము మూర్మ్మము పాదుకార్ధము- శుక్తి, శతపదియును ఎనిమిదివిధంబులుగ నుండును.

సీ. ఆవర్తమ మరాప గావర్తమున కైన
పాదుక పాదందు పాయగొమ్మ
ముకులంబు మల్లికా ముకులంబు సైదోడు
శతపాది జర్రికి సరిగడంబు
చిప్పకు శుక్తినె చ్చెలి పాదుకార్ధంబు
తునిసిన భాగంబు తోడుదోడు
మూడ నాకువునకు దొనయు వల్మీకంబు
మూకకుమంచున మూపామరయు
నిట్టిసుళ్ళ ప్రమాణంబు లేర్పరింతు
పూర్వశాస్త్ర క్రమంబున బొల్పు మిగుల
అహితహృద్భల్లరాయ సాహత్తిమల్ల
మహిత విభవేంద్ర కంపకు మారచెంద్ర. 5

ఆవర్తమనుసుడి గంగలోనిసుడి, ముకుళము మల్లెమొగ్గ శతపాది- జెర్రిశుక్తి- ముత్యపుచిప్ప, పాదుకార్ధ- విరిగినపాదంబు, వల్మీకము- పుట్టమూక- మంబునమూపావలెయుండును.

వ.........................తత్ప్రమాణంబులు సుళ్ళయొక్క పరిమా
ణంబుల జెప్పుచున్నాడు.

సీ. అంగుళత్రియమున ॥ నవలీఫకము నిల్చు
రెండంగుళంబుల ॥ నుండుశక్తి
చతురంగుళంబుల ॥ శతపాది పరిపాటి
పాటించు నంతన ॥ పాదుకయును
ముకుళంబు నుడియును ॥ మోబునంగుళ చతు
ర్భాగంబునందు త్రి ॥ భాగమునను
పాదుకార్ధము హీన ॥ పాదాంగుళంబున
మూకమష్టాంగుళ ॥ మునదనర్చు
నిట్లు చెప్పిన వాటిని ॥ నెల్ల సుళ్లు
నిలిచెనేనియు దమతమ ॥ ఫలము నిచ్చు
నట్లు కాకుండ నందల్ప ॥ మధికమైన
చండభుజబల మీానర ॥ గండకంఠ. 7

వ. ఇట్లు వివరించిన యెనిమిది దెరంగుల సుళ్ళలోపల శుభాశుభావ
ర్తంబులు పరికించు నెడ నావర్తంబులు ముకుళంబులు శుక్తులు శు
భంబులు ప్రధానంబులై యుండు తదావర్తంబులు నామాంబులకు
గొన్ని శుభంబులు గొన్ని యశుభంబులు నన రెండు దెరంగులై
యుండు నవిధృవావర్తంబులు పదియును పదినెలం భాయకుండు
నాగంతుకంబులయిన శుభాశుభవర్తంబులు నూటపదమూటిలోన
ముప్పదియేడు శుభంబులును డెబ్బది యాఱు యశుభంబులును
ననబరగుచుండు తత్ఫలంబులు తన్నివాసంబులు ధృవంబుల కధిదేవ
తలచు గ్రమంబున వివరించెదను. 8

పైనవివరింపబడిన యెనిమిది విధంబులైన సుళ్లలోనుశుభా
శుభములను గనుగొనునప్పుడు ఆవర్తము- ముకుళము శుక్తిశుభ

ప్రదాయకములై యుండును. ఆవర్తములలో శుభాశుభము లఁ గలిగి రెండు తెరంగులైన యావర్తంబులవ్వియను.

క. ఊరమున శిరమున రంధ్రో
పరంధ్రముల రెండు ॥ ప్రస్థానములో
నుత్తరమున నొకటొకటిగ
వరవాజుల పయిని దశ ॥ పదిధృవులయ్యెన్. 9

గుర్రమునకు 10 ధృవులుండవలసినస్థానములు. చూడు- ప్రథమాశ్వాసమున 11 వ పద్యము, మరల నిచ్చట నేల చెప్పబడియెనో తెలియదు.

గుర్రముయొక్క- తొలంకులందును, శిరముమీఁదను నుదుట ను- వక్షమునందును.

అధిదేవతలు.

మ. పరగంవాజి తొలుంకులం శిరముపై ॥ ఫాలప్రదేశంబునన్
వరుసన్ వక్షముపై జనించిన సుడుల్ ॥ వర్ణ్యంబులో నుల్లరున్
నరనారాయణ యక్షరాక్షసధృవుల్ ॥ నక్షత్రనాథాప్యులు
స్మరతాప్తుండును మందగంధ వాహుండున్ ॥ నాసత్యులుం దేవతల్. 10

గీ. మొండిమస్తక హీనమై ॥ యుండు వాజి
జతలకు జెడ్డయది కడు ॥ ముట్టదగదు
మున్నుతానున్న నెలవున ॥ నున్నహరుల
మన్నిగొనికాని నిలువనీ ॥ దెన్నిగతుల. 11

చిన్నతల గలిగియుండి- సుళ్ళులేక మొండిదైనట్టి హయమును ముట్టుటకైనను తగదు. అది శాలలోనున్న యితరగుర్రములకు గూడ హానిచేయును.

క. నెలవులముప్పదియునుగల
తురగంబునుబ్రతుకు పెద్ద ॥ కాలముశుభమై

నిలువనుఱెడవే శుభములు
వెలయక యనిగొన్న ధృవులు । వెలిత్రెయున్నన్. 12

ముప్పదియేన్లకు తక్కువదైయున్న గుర్రము ఎక్కువకాలము బ్రతుకనోపదు.

క. నెలవ్రులు విడిచి వదనులో
పలనొక్కటి విడువబడిన । పరిపాటి మెయిన్
నిలువక్క తక్కిన ధృవములు
గలతురగము బ్రతుకువాడు । గట్టగననగున్. 13

ధృవు లుండవలసిన స్థలములలో నున్నయెడల నాగుర్రమును బ్రతుకదలచువాడు కట్టదగదు.

క. హీనావర్తంబులు గల
క్షీణతముగా జేయుకొలది । నెక్కువదైనం
మానక చెప్పగ నోపగును
గాసం ధృవుకొలది నిలుపగావలె హరికిన్. 14

ఆవర్తంబులను సుళ్ళు లేని తురగము ఫలమిచ్చుజాలదు. ఎక్కువదైన నావర్తంబులు గల తురగముకూడ తీరనివ్యథనొసగును. గాన కొలదిగా ధృవులుగలిగి హరిని నిలుపవలయును.

క. నడుము దెగి రెండు దెగవై
పొడమిన ధృవుగలుగు వాజి । బోదోలకనే
జడుము తెగి చెక్కు నాతని
ఒడలు నదల పొత్తకూడి । యుండదు తడవై. 15

నడినడుమున తెగి రెండు చేయుబడిన తురగమును సాహసించి యెక్కువాడు చిరకాలము జీవింపడు.

క. నెలవుల నిలుపకదాపలి
వలపలిదెసకు దొలగియున్న । వలపలిసుడి దా

వలిదెసకుజనిన హారిఘూ
స్థలినిజభూవిభుని రాజ్యవిత్త । చలనము సేయున్. 16

కుడివైపున నుండవలసిన సుడి యెడమవైపునను ఎడమవైపున నుండవలసిన సుడి కుడివైపునను యున్న తురంగము యజమానుని ధనహీనుని జేయును.

శుభావర్తంబులు.

క. నెలవులనుదట బాహులతో
కలనొస కంఠతలల । కేశాంతములన్
గూబలపై సరసత
గల సుళ్ళుశుభములిచ్చు । కంపనృపాలా. 17

శుభావర్తలక్షణంబుల దెల్పుచున్నాడు.

నెలవులందును నుదుటలందును బాహువులందును నొసట లందును కంఠతలమందును కేశాంతమందును చెవుగూబలయందును సుళ్లుగల తురగము శుభములనొసగును.

సీ. శలవుల కేశాంత । ముల రెండురెండట్లు
కొలకుల పదల పీనులమొదళ్ళ
మూడునాలుగురెండు । మూడుతై నెలవుల
నాల్గింటసుళ్లున్న । గల్గునొసల
అదిమూడువాల్గునె । పదమూడుచోట్లను
పండ్రెండు సుళ్ళలో । భాగములను
కరయుగంబున రెండు । గడలనివాడ
వస్తువములమూడు । వరుసనిట్లు
నెలవు లిరువదిన్ని । బెటవారనిలిచిన
సుళ్లుముప్పదియేడు । శుభతరములు

తత్ఫలంబులెల్ల । తర్వాత వివరింతు
కంపరాజ భూమి । లింపరాజ. 18

సెలవులయందును కేశాంతములయందును వీచులయొక్క మొదళ్ళను.

క. చక్కగ సెలవులరెంటన్
జక్కనిరోమజములున్న । సైంధవరత్నం
బెక్కిన రౌతుకులంబున
నెక్కుడుమునిచ్చుచుండు । నిష్టార్థంబుల్. 19

సెలవులయందు రెండురోమజములు (సుళ్లు) గలిగినటువంటి తురంగమును ఎక్కినరౌతునకు సర్వకాల సర్వావస్థలయందును యిష్టార్థముల నిచ్చుచుండును.

క. సుక్తులు కేశాంతములను
వ్యక్తములై రెండుగల్గు । వాహము నెక్కన్
యుక్తిగలవాడు విజయా
సక్తుండౌ పుత్రపౌత్ర । సంపదగలుగున్. 20

కేశాంతములందు సుళ్లుగలిగిన గుర్రము నెక్కినవాడు విజయుండై పుత్రపౌత్ర సంపదలతో తులతూగుచుండెను.

గీ. హాయము రంధ్రోపరంధ్ర పర్యంతభూమి
గానవచ్చిన సుళ్లమే । ఖలములంచు
అట్టిమేఖలి నెక్కిన । యధిపుడెపుడు
మణివిభూషణ సౌభాగ్య । మహిమదనరు. 21

క. విలుతురు తురంగవేదులు
వెలయగ జెవిగూబలందు । వృషభావర్తాం
బులుగల్గుతురగ రత్నము
విలసన్మణి కుండలాది । విభవములిచ్చున్. 22

చెవి గూబలక్రిందనున్న సుడికి వృషభావర్తం బనఁబడును. వృషభావర్తంబుగల తురంగమును హయలక్షణ శాస్త్రసంపన్నులు అధిక విభవంబుల నిచ్చునని త్వరితముగ తెలుపుదురు. (కొందరు).

సీ. నలుమూలలసుడులై నాలుగురోమసుడుల
జాతురంతికమను సంజ్ఞఁ బరఁగి
ముమ్మూలలందుండు మూఁడురోమజములు
త్రేతాగ్ని నాఁగ వి ఖ్యాతిఁ బరఁగి
మొగిదంతిదైయుండు మూఁడు రోమజములు
నిశ్రేణికాఖ్యమై నివ్వటిల్లు
సంగడిదై రోమ జములు రెండుండిన
యమళమనాఖ్యయం బుమించి
హయముఖాలంబుమీఁదని యాకృతులను
దానకంబుల నాల్గింట దవరిమించి
సుళ్లు పండ్రెండు ఫలమును సొరిది వినుము
రాజదేవేంద్రయోభళ రాజకంప. 23

నాలుగుమూలలను నాలుగు సుళ్ళుండిన రొమ్ముల స్థానిని జాతురంతికమందురు. త్రికోణాకారముగ మూడుమూలల సుళ్లుండిన త్రేతాగ్నియందురు. దొంతిని విధంబున మూడుసుళ్లుండిన నిశ్రేణిక యనంబరగును. రెండుసుళ్లు సమీపంబుననుండ యమళమందురు. ఈసుళ్ళన్నియు నొసటనుండవలయును వీనిఫలములఁ జెప్పుచున్నాను

కం. నెన్నొసలజాతురంతిక
మున్నతురంగంబునుతము హర్షోత్సవకరమై
సన్నుత ధరణీ రాజ్యస
మున్నత సౌఖ్యంబు లిచ్చు నోభళకంపా !

నెన్నొసలుమీద చాతురంతికమను సుడియున్న తురగమును సామ్రాజ్యావకరమైన ధరణీరాజ్యసుఖంబుల నిచ్చునని విలుతురు.

క. నిశ్రేణిక ఫాలంబున
విశ్రుతముగ ఘోటకంబు । విశ్వములోనన్
ఆశ్రిఖిలసత్పురరంభో
గశ్రీయువిభవమిచ్చు । గంపమహీశా. 25

నిశ్రేణికయను నామధేయముగలసుళ్ళు ఫాలభాగముపైనేయశ్వమునకుండునో అది విభవైశ్వర్యముల నొసగును

మ. కదిలంబారగ సుళ్ళువాలుగ నురోభాగంబున౯ మస్కాలం
గదియంగాదగు రోచమానము సుమీ । త్ర్యస్థానమందుండెనా
నది శ్రీవసుకి నామధేయమగు నా । యశ్వంబుచేకూర్చు న
న్నదలక్ష్మీశ్రయభోగభాగ్యవిలస । ద్వాన్యప్రతాపోన్నతుల్. 26

ఉ. వాల్గురోమజాలముల । వాలుగమూలల వేరసంబుపై
చాలిచియున్న తేజిపరిమ । దంబున నెక్కెడి మానవేశ్వరుం
డాలయమందు శత్రునిచయంబునణంచి తదీయ ల
క్ష్మీలలనా విశేషసుడి । కేలిగను౯ మహాకంపభూవరా. 27

గీ. పోలినురముమీద । సుక్తులుమూడుండు
సైంధవంబు సర్వ । సౌఖ్యదంబు
దానినెక్కి శత్రు । సేనల జెండాడి
విభుడు మగుడిదివ్య । విభవుడగును. 28

ఉరముమీదను మూడుసుళ్లుగల తురగముసర్వసౌఖ్యములను నిచ్చును. అట్టితురగము నెక్కినవాడు శత్రుసేనల చెండాడి అధిక విభవముకలవాడగును.

క. అంగద నామముగల్గుచు
రంగము బాహువుల సుళ్లు । ప్రఖ్యాతముగా

రంగ నవరత్నవిభవా
సంగతమొగి నిల్చుసర్వ ॥ సంపదలొనగున్. 29

అంగదనామము గలిగినటువంటి తురంగమునకు బాహువు లందు సుళ్లున్నయెడల నానావిధరత్న భూషణములను సర్వసంపద లొసగును.

క. దేవమణి దేవమణియును
మానవుని గళంబుజేరి ॥ మహినుండ్నుట న
ద్దేవమణి గల్గుతురగము
దేవేంద్ర శ్రీయొసంగు ॥ కృతిగరిం నృపా.

సీ. ప్రాసాద తోరణ ॥ వరతిరింశ............
సరసిజ వేదికా ॥ స్వస్తికములు
త్రిశాగ్నియమళని ॥ శ్రేణికా శ్రీవృక్ష
చాతురంతికగదా ॥ చక్రములును
కలశాంగలశుక్తి ॥ ఖడ్గారఖండేందు
వజ్రయూపాంకుశ ॥ కల్పకములు
అశ్వత్థవర్ణ స్వారోష్ణిష పదాంబుజ
పాంచజన్యంబుల ॥ పగిదినుండు
ధృవులురముపైనుండె నొసలిపై ॥ నొండెగల్గు
తురగరత్నంబునెక్కిన ॥ నరవరేణ్యు
డరులనిర్జించి తద్రాజ్య ॥ మనుభవించు
రాజకులదీప యాభళ ॥ రాజకంప.

సీ. కటికంఠ నాసికా ॥ పుటగండకరమూల
జానుమాన్యాహాను ॥ స్కంధములను
ఆలీఢ సృక్కిండపాలాశ్రు తాండవ
కుక్షివాలస్థూల ॥ క్రోడములను

భూరిమధ్య కర్ణాగ్రి ॥ ములరెండు శ్రేంగుగా
కోరిద ఘోణాసన ॥ పోరిధములను
కాకసగణ్ణనాభి ॥ కకుదు త్తరోష్టపు
హ్రాతనాభి గాదంబు ॥ లొకటొకటి
కుష్టికముల గళల ॥ గూర్చుల జంఘుల
నాభిం కాళ్ళుసుళ్ళు..............సుళ్ళు
మొగిపిపానమెగువ ॥ మూగి దెబ్బదియూరు
గాని హయమునకు ॥ మేనకంప. 32

క. చిత్తము సుడియుడ రాచును
విత్తులసుడి పుత్రిహారము ॥ వీపునసుడిదా
హ్రుత్తమునకు సరిహారికిని
కుత్తుకసుడియున్న హయము ॥ గొనరాచార్యుల్. 33

బీజములపై సుడియున్న తురగమును ఎక్కినరాతునకు పుత్రి నాశనమగును. కుత్తుకమీద సుడియున్నను ఆతురగము గొనుటకు తురంగశాస్త్రజ్ఞులు సమ్మతింపరు.

చ. కటమున శంఖదేశముల ॥ కన్నులకొలుకుల పోధగండహ్రా
త్పుటములకక్షమూలముల ॥ పుచ్ఛగుదంబుల క్రిందటన్ కకు
త్తటములకోక నాసనపదంబుల జంఘులజానుసంధులన్
బటనగుసుళ్లు వింశతియు ॥ పైనసుయూరుమహాగ్రిదోషకుల్.

35. గ్రంథపాఠమువలన యీపద్యము నశించినది. అక్షరములు స్ఫుటముగ కాన్పించుటలేదు. అచ్చుపుస్తకమందున్న పద్యమున తప్పులు మెండుగ గానంబడియెను. అందుచే విడువబడెను.

ఉ. కాకసమందు రోమజము ॥ గల్గినవాజియు రాతువాజిగా
నూకికళేబరంబు మరి ॥ నూల్కొనియుండగ జేరియుగ్రిపుం

గాతుల గొర్ద్రం గరచి । కండలు గుంజాలు వీకిబికిపే
రాకలికోదరంబులు పభయము । బాదవసుద్రిక ల్లల్లసిండగన్. 36

చ. హారికకుదంబుపైసుడి మహాదురితంబుగ సర్వశాస్త్ర సం
హారమెఱుఁగు పట్టిసుడి । యశ్వముగట్టిన నింటఁబుట్టినన్
సురంతె విప్రులఖ్యాలకు । జూడక ముట్టక యివ్వనొప్పు తే
కరికప్రదేశముల సుజ్ఞముస । కప్పుడుహారగ త్రోలనొప్పుగన్. 37

గురిగల మూపుర మొండవలసిన స్థలమున సుడియున్న మొదల నపుస్తక మహాదురితములు గలిగించును. కావున అట్టి సుడి గల తురగమును యెడల కంటిదానిని చూడక విప్రులకిచ్చవలెను. శ్రేష్ఠా శత్రుడింపదానికు దోలవలెను.

క. కపోతావర్త తురంగము
కపోతావర్తంబుగల్గు । నధిపతికైనన్
వాహ్యోదయమ్మల వానల
నశుభముగ దట్టవు । నాభశాదిపకంపా. 3

కపోతావర్తమను సుడిగల తురంగము అధిపతికి నష్టము కలిగించును.

కం. ఎదనొప్పు నంపవానల
గదియుచు గురియించుననుచు । ఘను లెవ్వరుం
గదిసి కనువిచ్చిచూడరు
హృదయావర్తంబు వాజి । నెక్కుందగునే.

హృదయావర్తమను సుడిగల తురగము నెక్కినచో శరపరంపరలజిక్కి ఓటమిజెందుదుమని జనులెవ్వరద్దానిని జూడరు.

ఉ. జానువునందు సుళ్లుగల । సైంధవముక్ భాదినెక్కువాడు శో
కానల దగ్ధదేహుఁడగు । కాంక్షణచే యుదిశాలనుండినన్

మానకచోరవైరినృప । మార్గణరోగవిషాగ్నిలందా
ధీనునిజేసి రాజ్యసుఖ । హీనునిజేయుట తథ్యమేరికిన్. 40

మోకాళ్లను సుళ్ళుగల తురగము నెక్కినవాడు శోకదవానలమందు జిక్కియుండును. అట్టిగుర్రము ఎవనిశాలయందుండునో యాతడు దొంగలచేతను శత్రురాజులచేతను రోగాదులచేతను పీడింపబడి రాజ్యసుఖదూరుడగును.

క. వెన్నున సుడిగలతురగము
కన్నంతనె విడకయెక్క । నడగుట యెల్లన్
మున్నుగాని బ్రహ్మరాక్షసు
డున్న మహీజంబు నెక్క । నుబ్బుటతలఁపన్. 41

వెన్నుపై సుడిగల తురగమును చూచినంతనే విడిచిపెట్టక ఎక్కుటచూడగా బ్రహ్మరాక్షసుడు నివసించియున్న మహీజమును ఎక్కుటవంటిది.

చ. హరికకుదప్రదేశమున । నశ్వముఱొమ్మున వాజివెన్నునన్
